రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## కెసిఆర్ పాలనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

- సమన్వయ కమిటీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ప్రయోజనాలకోసం నిరంతరం పరితపించే కెసిఆర్ పాలనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎలిమినేడులోని తన స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమం సమపాలల్లో చేస్తు జనరంజక పాలన కొనసాగిస్తున్నాడని అన్నాడు. కెసిఆర్ పాలనలో జరిగిన మంచిపనులను ప్రజలకు విస్తృతంగా వివరించాలని అదేవింగా గతంలో పరిస్థితులను ప్రజలకు గుర్తు చేయాలని క్యాడర్‌కు సూచించారు. కరెంటు గోసపడ్డ పరిస్థితుల నుండి నిరంతర వెలుగుల వైపు తెలంగాణను తీసుకవచ్చిన కెసిఆర్ దార్శనిక పాలనపై ప్రచారం నిర్వహించాలని చెప్పారు. చేసిన మంచి పనులు ప్రజలకు ధైర్యంగా చెప్పుకొని ప్రజలను చైతన్యం చేయవలసిన భాద్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. యాభై రోజులపాటు పార్టీ కోసం, ఐదేండ్లపాటు ప్రజల కోసం పనిచేయడమే బిఆర్ఎస్ శ్రేణుల లక్ష్యమని అన్నారు.

# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎన్నికల నియామవళి అమలు, విధివిధానాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులతో సమావేశం ఏర్పాటునిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ఎన్నికల విధుల్లో పనిచేసే అధికారులు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నియమావళి ని ఉల్లంఘన పాల్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామస్థాయి నుండి వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడల పై ఉన్న వ్రాతలను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ పార్టీల నాయకులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు అధిక సంఖ్యలో పోలింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకునేలా, ఓటు యొక్క ప్రాముఖ్యతపై స్వీప్ కార్యక్రమాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలతో పాటు వీల్ చైర్లు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచే విధంగా సంబంధిత అధికారులు సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, విజయకుమారి, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు, పలు పార్టీల నాయకులు

# జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

**-జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 26లక్షల91వేల167మంది ఓటర్లు**
**-జిల్లాలో 2వేల397పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**
**-జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్**
**-ఎన్నికల కోడ్‌తో ఇక కొత్త పనుల శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు బ్రేక్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 10, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ ఎన్నికల కోడ్‌ను అధికారులు పకడ్భంధీగ తూచ తప్పకుండ అమలు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 26,91,167మంది ఓటర్లు ఉన్నట్లు, జిల్లా వ్యాప్తంగ 2,397 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినందున మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) అమలులో ఉందన్నారు. షెడ్యూల్ విడుదల తరువాత 72గంటలు అతి ముఖ్యమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగ్స్, బ్యానర్లు, వాల్‌రైటింగ్ 24గంటలలోపు తొలగించాలన్నారు. అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48గంటల్లోపు, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న వాటిని 72గంటలలోపు తొలగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వెబ్‌సైట్లలోనూ రాజకీయ నాయకుల ఫోటోలో తొలగించాలని ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదని కలెక్టర్ సూచించారు. అదే విధంగ ప్రభుత్వ అథితి గృహాలు, హెలిప్యాడ్, ప్రభుత్వ మైదానాలు, ఫస్ట్ కమ్ ఫస్ట్ కి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగ ఎలాంటి కొత్తవి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయటానికి వీలు లేదని అన్నారు. ప్రగతి ఉన్న పనులు మాత్రమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రగతిలో ఉన్నా ఇంకా ప్రారంభం కాని కొత్త పనుల జాబితాను తమకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగ కొత్త పనులు చేపట్టటం, ప్రకటించటం వంటివి చేయరాదని కలెక్టర్ అమోయ్‌కుమార్ స్పష్టం చేశారు. సీ-విజిల్ పర్యవేక్షణ చేయాలని, టోల్‌ఫ్రీనెంబర్‌తో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలు, విద్యార్థులు, యువతకు సీ-విజిల్ యాప్‌పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబరు 3వ తేదీ నుంచి 10వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. 13న స్క్రూట్నీ ఉంటుందని, నామినేషన్ల ఉపసంహరణకు నవంబరు 15వ తేదీ అని అన్నారు. నవంబరు 30వ తేదీన ఎన్నికలు (పోలింగ్), డిసెంబరు 3వ తేదీన కౌంటింగ్ ఉంటుందన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యను నియోజకవర్గాల వారీగ కలెక్టర్ వివరించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషులు 3,06,854మంది, మహిళలు 2,88,486మంది, ఇతరులు 42మంది మొత్తం 5,95,382మంది ఉన్నారు. మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషులు 2,36,804మంది, 2,32,009 మంది, ఇతరులు 9మంది మొత్తం 4,68,822మంది ఉన్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషులు 3,51,307 మంది, మహిళలు 3,17,793మంది, ఇతరులు153మంది మొత్తం 6,69,253మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషులు 2,34,575మంది, మహిళలు 2,12,828మంది, ఇతరులు 120మంది మొత్తం 4,47,523మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషులు 2,65,493మంది, మహిళలు 2,44,657 మంది, ఇతరులు 37మంది మొత్తం 5,10,187మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పురుషులు 13,95,033మంది ఓటర్లు, మహిళలు 12,95,773మంది ఓటర్లు, ఇతరులు 361మంది ఉండగ మొత్తం 26,91,167మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న తదితరులు

## ప్రజావాణి తాత్కాలిక వాయిదా

### -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** నవంబర్ మాసంలో నిర్వహించే శాసనసభ ఎన్నికల దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం తిరిగి ప్రజావాణి యథావిధిగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అప్పటి వరకు ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

## మోగిన నగారా... అప్రమత్తమైన అధికారులు

- ప్రభుత్వ కార్యాలయాల్లో తొలగిస్తున్న సంక్షేమ పథకాల ఫ్లెక్సీలు




ఫ్లెక్సీలను తొలగిస్తున్న సిబ్బంది.

**షాద్‌నగర్, అక్టోంబర్ 10, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికలకు మూహుర్తం ఖాయం కావడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అప్రమత్తమవుతున్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లను అధికారులు సిబ్బందితో తీయించారు. వచ్చే డిసెంబర్ 3వ తేది వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏలాంటి ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు ఉండోద్దన్న నిబంధనలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న ఫ్లెక్సీలను సిబ్బంది తొలగించారు.

## మానవత్వం చాటిన మంత్రి మహేందర్‌రెడ్డి

- బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్, ఇద్దరికి గాయాలు
- దగ్గరుండి బాధితులను ఆసుపత్రికి తరలించిన మంత్రి



ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శిస్తున్న మంత్రి

**పెద్దెముల్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితల పట్ల రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనుల భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి మానవత్వం చాటారు. అతివేగంగా వచ్చిన ఓ టిప్పర్ బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు గాయాలపాయ్యారు. అటుగా వెళ్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి తన కాన్వాయిని ఆపి ప్రమాదంలో గాయాలపాలైన బాధితను పరామర్శించారు. అంబులెన్స్ వచ్చే వరకు అక్కడే ఉండి బాధితులను దగ్గరుండి ఆసుపత్రికి తరలించేలా చొరవచూపారు. అక్కడి నుండే వైద్యులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలని సూచించారు. ఈ సంఘటన మంగళవారం వికారాబాద్ జిల్లా పెద్దెముల్ మండలం కందనెల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ద్విచక్ర వాహనంపై ఇబ్రహీంపట్నం నుండి హైదరాబాదుకు వెళ్తున్న సమయంలో ఇబ్రహీంపట్నం బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్‌చేంజ్ వద్దకు రాగానే లారీ వెనక నుండి డీ కోటింది. దాంతో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న రామవత్ నాన్కు (40) తీవ్ర రక్త స్రావంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు మాడ్గుల మండలం, దుబ్బగడ్డ తండ గ్రామనికి చెందిన వారిగా గుర్తించారు. ఆమే మీర్‌పేట్‌లో రోజూ కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తుంది. మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

# టిక్కెట్లు కేటాయింపులో అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

**-ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి**

**ఆమనగల్లు, అక్టోబర్10, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు కేటాయింపులు అధిష్టానం నిర్ణయం మేరకే జరుగుతుంటాయని ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేస్తుందని ఆయన వివరించారు. ఆమనగల్లు మండలం అయ్యాసాగరం అటవీక్షేత్రం సమీపంలోని డీఎంకే ఫంక్షన్ హాలులో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్‌తోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పార్టీ శ్రేణులు హాజరైనారు. ఈసందర్భంగా వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని పార్టీలోకీ ఆహ్వానించినట్లు ఆయన వివరించారు. ఎంతటి వారైన పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. వచ్చే ఎన్నికలలో గెలుపు గుర్రాలకే పార్టీ టిక్కెట్లు కేటాయిస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కునేందుకు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కల్వకుర్తి కంచుకోటపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని, అందుకు ప్రతిఒక్కరూ సైనికుల్లా శ్రమించాలని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నియంతృత్వ పోకడలతో సామాన్య ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ పథకాలు తన వర్గంకే కేటాయిస్తూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు అన్ని పార్టీలు కృషి చేశాయని, చివరికి కాంగ్రెస్‌పార్టీ చేసిన త్యాగ ఫలితం మూలంగానే రాష్ట్రం ఏర్పడిందని, బంగారు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ స్కీమ్‌లతో పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాభివృద్ధికి దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో భట్టు కిషన్‌రెడ్డి, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీలు కమ్లీ మోత్యనాయక్, అనితవిజయ్, యాట నర్సింహ్మా, బిచ్యనాయక్, బిక్యనాయక్, కృష్ణానాయక్, వస్పుల శ్రీశైలం, అలీమ్, మోతిలాల్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, పర్వతాలు, వస్పుల శ్రీకాంత్, కొండల్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి

## ప్రభుత్వం తీసుకున్న భూములు రైతులకు తిరిగి ఇస్తాం : ఈటల

**కందుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** అన్నివర్గాల ప్రజలను మోసంచేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మరోమారు అధికారం ఇస్తే మళ్లీ ప్రజలకు దగాతప్పదని భాజపా శాసనసభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ముచ్చర్ల గ్రామంలో నిర్వహించిన భాజపా కార్నర్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అధిదిగా హాజరైన ఈటల మాట్లాడుతూ... అమరుల త్యాగాల పునాదులపైన ప్రజల అకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ సాదించుకోవడం జరిగిందన్నారు. సాదించుకున్న తెలంగాణలో అమరుల త్యాగాలు, ప్రజల అకాంక్షలు తుంగలో తొక్క బద్దాయన్నారు. అభివృద్ధి పేరుతో ఈప్రాంతంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలనుండి సాగుభూములను ప్రభుత్వం తీసుకున్నదని ప్రభుత్వం తీసుకున్న భూములను భాజపా అధికా రంలోకి వస్తే తిరిగి ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. పంటలు సాగుచేసుకునే రైతు ఎకరా భూమిని తీసుకుని వారి పంట పొలాలలోనే అదే రైతుకు 120 గజాల ఇంటి స్థలం ఇస్తే ప్రజలు జీవించేది ఎట్లా అన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు వస్తే అసైనీ రైతుల భూములు మార్కెట్ దరకు అమ్ముకునేలా అవకాశం కల్పిస్తామని తెలిపారు. కేసిఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రజలపైన భారం తగ్గాలంటే భాజపా అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిద పార్టీల నుండి భాజపాలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు ఆచారి, జిల్లా అధ్యక్షులు బి నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీరాములు, ఇదేవేందర్‌రెడ్డి, పాపయ్యగౌడ్, లక్ష్మణ్‌ముదిరాజ్, కొప్పుబాష, అశోక్‌గౌడ్, మందపాండు, మల్లేష్, అంజిరెడ్డి, మహేందర్, దయానంద్‌గౌడ్, నాగిరెడ్డి, తెరటి రవి, క్రిష్ణ, భూమి రెడ్డి, జంగారెడ్డి, సుదాకర్‌రెడ్డితో పాటు అయా గ్రామాల నాయకులు, కార్యకర్త లు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




ముచ్చర్ల గ్రామంలో భాజపా నిర్వహించిన కార్నర్ సమావేశం

## రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్ అమోయ్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 10, ప్రభాతవార్త**

తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండ రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ కోరారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, పలు అంశాలపై కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవరించాలని అన్నారు. రాజకీయ నాయకులకు ఎన్నికల నియమావళిని, నిబంధనలను ఆయన స్పష్టంగ వివరించారు. నిబంధనలకు విరుద్దంగ చేపట్టకూడని కార్యక్రమాలతో పాటు వ్యవరించాల్సిన తీరుపై కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యాప్తంగ ప్రత్యేక బృందం ఎల్లప్పుడు పర్యవేక్షిస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రాజకీయ నాయకులు అడిగిన పలు సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చి నివృత్తి చేశారు. అదే విధంగ సి-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలని, అన్ని రాజకీయ పార్టీల వారు తమ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగ కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగ శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అమోయ్ కుమార్, డిఆర్ఓ హరిప్రియ, పలు రాజకీయ పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల కోడ్ అమలు సందర్భంగ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, తదితరులు

## లింగాపూర్‌తండా చెక్‌పోస్టు వద్ద కారు తనిఖీ

**-రూ.89,500రూపాయలు పట్టివేత**
**-ఎన్నికల కోడ్‌తో పోలీసుల తనిఖీలు షురూ..**

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త :** శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని లింగాపూర్ తండ వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేశారు. ఓ కారును తనిఖీ చేయగ 89,500రూపాయలు పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం లింగాపూర్ తండ వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. అయితే దీనిలో భాగంగ పోలీసులు మహీంద్ర కారు ఎక్స్‌యువి 700కారు టిఎస్08జెఎల్ 2233ని ఆపి తనిఖీ చేయగ కారులో 89,500రూపాయలు ఉన్నట్లు వీటికి సంబంధించి అట్టి కారు డ్రైవర్ వద్ద అట్టి డబ్బుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు చూయించనందున ఆ డబ్బును శామీర్‌పేట పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకవచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగ లింగాపూర్‌తండ వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. తుర్కపల్లి-మూడుచింతలపల్లి-కీసర రూట్‌లో శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం లింగాపూర్ తండ వద్ద పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీలు చేస్తున్నారు.

## వాటర్‌మెన్‌లకు వేతనాలు పెంచక ఆర్థిక ఇబ్బందులు

-కమిషనర్ జైతురామ్ వద్ద మొర..
-సమస్యను పరిష్కరించాలన్న కౌన్సిలర్లు



తూంకుంట మున్సిపాల్టీలో పనిచేస్తున్న వాటర్‌మెన్‌ల వేతనాల పెంపు సమస్యను పరిష్కరించాలన్న కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, బి.రాజుయాదవ్‌లతో కలిసి పాల్గొన్న దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీలో పనిచేస్తున్న వాటర్‌మెన్‌లకు వేతనాలు పెంచాలని పలు సార్లు కమిషనర్‌ను కోరినా సమస్య పరిష్కారం కావటం లేదని వాటర్‌మెన్‌లు మున్సిపల్ కార్యాలయం వద్ద వారు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో వాటర్‌మెన్‌లు వేతనాల సమస్యను పరిష్కరించాలని, కమిషనర్ స్పందించటం లేదని భావిస్తూ కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, బి.రాజుయాదవ్‌లను ఆశ్రయించటం వారు మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసి కమిషనర్ జైతురామ్‌ను కార్యాలయం ఛాంబర్‌లో వారు కలిశారు. గత మే నెల నుంచి వేతనాలు వాటర్‌మెన్‌లకు 19,500 రూపాయల చొప్పున వేతనాలు పెంచాలని, 13శాతం పిఆర్‌సితో కూడ పెంచాలని ఉన్నా, ఇతర మున్సిపాల్టీల వారు ఇస్తున్నా, తూంకుంట మున్సిపాల్టీలో మాత్రం తమ వేతనాలు పెంచటం లేదని కమిషనర్‌ను వారు కోరటం జరిగింది. అయితే ఇతర మున్సిపాల్టీల నుంచి ఇస్తున్నట్లుగా ఆధారాలు తీసుకరమ్మంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 15,600 రూపాయల వేతనం మాత్రమే తూంకుంట మున్సిపాల్టీ నుంచి ఇస్తున్నారని వారు అన్నారు. కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి ఇతర మున్సిపాల్టీ వారిని ఫోన్‌లో సంప్రదించగ వాటర్‌మెన్‌ల వేతనాలు పెంచినట్లు 19,500రూపాయల చొప్పున ఇస్తున్నట్లు పేర్కొనటం జరిగిందన్నారు. అయితే వాటర్‌మెన్‌లకు వేతనాలు పెంచాలని కౌన్సిలర్లు కూడ కమిషనర్‌ను కోరటం జరిగింది. దీనికి కమిషనర్ జైతురామ్ స్పందిస్తూ ఇతర మున్సిపాల్టీలలో వేతనాలు పెంచి ఇస్తున్నట్లు తనకు ఆధారాలు చూపితే కౌన్సిలర్ల పాలకవర్గ సమావేశంలో పెడుతామని అన్నారు. దీంతో ఇతర మున్సిపాల్టీల నుంచి ఆధారాలు తీసుకవస్తామని వాటర్‌మెన్‌లకు వేతనాలు పెంచాలని కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి కమిషనర్ జైతురామ్‌కు సూచించారు. ఇతర మున్సిపాల్టీల తరహాలో తూంకుంట మున్సిపాల్టీ వాటర్‌మెన్‌లకు వేతనాలు పెంచి ఇవ్వాలని వారు కమిషనర్‌ను కోరారు. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో వాటర్‌మెన్‌లుగ విధులు నిర్వహిస్తు వేతనాలు పెంచక అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపున మున్సిపాల్టీ అధికారులతో, మరో వైపున జల మండలి సంబంధిత అధికారులతో విధి నిర్వాహణలో ఇరువురి మధ్యన ఇబ్బందులు పడుతున్నామని తమకు వేతనాలు పెంచాలని వాటర్‌మెన్‌లు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపిటిసి పులకంటి సస్పెన్షన్

**ఘట్‌కేసర్ అక్టోబర్10, ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ మండల చౌదరిగూడ ఎంపిటిసి పులకంటి భాస్కర్ రెడ్డి కొన్ని రోజుల నుంచి పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నాడు. అందువల్ల అధిష్టానం నిర్ణయం మేరకు మండల అధ్యక్షుడు, గ్రామశాఖ అధ్యక్షుడు కలిసి నిర్ణయం తీసుకొని పులకంటి భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని మండల అధ్యక్షుడు కర్ర రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్ తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి : జంపన ప్రతాప్



మొయిన్‌ను సత్కరిస్తున్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్, అక్టోబర్ 10 (ప్రభాతవార్త): కరీంనగర్‌లో జరిగిన మిస్టర్ తెలంగాణ 2023 బాడీ బిల్డింగ్ పోటీల్లో న్యూబోయిన్‌పల్లి పబ్లిక్ సెక్టార్ కాలనీకి చెందిన సయ్యద్ మొయిన్ (అజ్జు) సత్తా చాటాడు. మిస్టర్ తెలంగాణ 80 కేజీల బాడీ బిల్డింగ్ టైటిల్‌లో 2వ స్థానం, పురుషుల ఫిజిక్ టైటిల్‌లో 2వ స్థానం సాధించాడు. టైటిల్ సాధించి తిరిగి వచ్చిన సయ్యద్ మొయినును కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ తన నివాసంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించి పతకాలు సాధించి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. జంపన ప్రతాప్‌తో పాటు వీఆర్ హాస్పిటల్ ఎండీ నందకిషోర్, ఖలీల్, సిరాజ్, సర్వర్‌లు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న గజ్జల యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త : బిఆర్‌కెఆర్ ఆయుర్వేదిక్ ప్రభుత్వ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బిజెపి నేత వీరమల్ల కేశవరావు సహకారంతో పిజెఆర్ నగర్, ఎల్లమ్మబండ, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బిజెపి సీనియర్ నాయకులు ఎల్.నరేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రామరాజు, కమలాకర్‌రెడ్డి, నవీన్, ఆర్.కె. చారి, రఘు, రాజు, జితేందర్, రాహుల్, లడ్డు, సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డాక్టర్ మాధవరావు డాక్టర్ల బృందం సుమావరు 250మందికి పైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర



భరోసా యాత్రలో వద్దేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ పార్క్ నుండి ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర 60వ రోజు పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వద్దేపల్లి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త ఈ సమయాన్ని అధికార పార్టీ ఆగడాలను ప్రజలకు తెలిపే విధంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల హరీష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, ఉదయ్‌కుమార్, సతీష్‌గౌడ్, హరిప్రసాద్, బానేశ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు డ్రైనేజీ సమస్య పరిష్కారం



డ్రైనేజీ సమస్యను పరిష్కరింపజేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: వెస్ట్ మారేడ్‌పల్లిలో డ్రైనేజీ సమస్యను ఎట్టకేలకు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పరిష్కరించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళింది. సిబ్బంది వచ్చి పనిచేస్తుండగా కార్పొరేటర్ సమస్య పరిష్కారం అయ్యే వరకు అక్కడే ఉండి సమస్య పరిష్కారం అయ్యేలా చేసింది. దీంతో స్థానికులు అమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## బోయిన్‌పల్లి అంబేద్కర్ వ్యవసాయి మార్కెట్ చైర్మన్ పదవి నుంచి తొలగింపు

కంటోన్మెంట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా కొనసాగుతున్న ఆర్. హారికా ఆనంద్‌బాబును పదవి నుంచి తొలగిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర మార్కెట్ చట్టం 1966 సెక్షన్ 5 (11) ప్రకారం మార్కెట్ చైర్పన్ పదవి నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారి చేశారు. ఇలా ఉండగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రధాన అనుచరుడు హారిక భర్త ఆనంద్‌బాబు కావడంతో ఆమేను పదవి నుంచి తొలగించి ఉండవచ్చని భావిస్తున్నారు. కాగా ఈయేడు ఫిబ్రవరిలో చైర్పన్‌గా పదవీ స్వీకారం చేసిన హారిక ఆనంద్ బాబుకు పదవీ కాలం ఇంకా దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు ఉండగానే పదవీ నుంచి తొలగించారు.

## అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి టిడిపి పోటీ

**టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బల్లర్ ప్రవీణ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ బల్లర్ ప్రవీణ్

హైదరాబాద్, అక్టోబర్ 10, (ప్రభాతవార్త): పార్టీకి పూర్వవైభవం తేవడానికి కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలని టిడిపి అంబర్‌పేట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బల్లర్ ప్రవీణ్ పార్టీ కార్యకర్తలకుపిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అంబర్‌పేట్ నుంచి టిడిపి పోటీ చేస్తుందని ఆపార్టీ ఇన్‌ఛార్జ్ బల్లర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు మంగళవారం అంబర్‌పేట్‌లోని నియోజకవర్గ టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పోటీ చేస్తున్నట్లు చెప్పారని తెలిపారు. అంబర్‌పేట్ నియోజకవర్గంలో టిడిపి సానుభూతి పరులు అధికంగా ఉన్నారని ,ఎన్నికల్లో పోటీ చేస్తే వారంతా మద్దతు తెలుపుతారని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు భాస్కర్, కె.రాంచందర్‌గుప్త, పెంటం రాజు అనిల్‌కుమార్, వరకురాం ,రవిగౌడ్, విజయ్, సత్యనారాయణ, కట్ట రాములు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థలానికే మార్గదర్శకుడు ప్రముఖ నటుడు శ్రీహరిరావు

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : ప్రఖ్యాత నటుడు శ్రీహరిరావు రంగస్థల రంగానికే మార్గదర్శకుడని ఆయన తెలుగురాష్ట్రాలకు చెందిన రంగస్థల నటులు ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయనకు ఘననివాళులర్పిస్తూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సీనియర్ నటుడు మల్లాది రమణ మహబూబ్‌నగర్‌లో పద్యనాటకాలు విస్తృతికి ఆశేషంగా కృషిచేసిన మహోన్నత నటుడని కొనియాడారు. సాహితీకిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు శ్రీహరిరావు నాటకరంగానికే కాకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి, సామాజికసేవకు నిలువెత్తు నిదర్శనంగా ఎన్నో కాలనీలకు బస్సు, భూగర్భడ్రైనేజీ తదితర సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ప్రముఖులు వీరేందర్, విజికె.మూర్తి, శివరాంప్రసాద్, సూర్యప్రకాష్, శ్రీనివాసరావు, నందిరాజు లక్ష్మీనారాయణ తదితరులు మాట్లాడుతూ శ్రీహరిరావు కేవలం తన నటనకే పరిమితం కాకుండా తోటి కళాకారులను, యువతను ఇతోధికంగా ప్రోత్సహిస్తూ వారిని ఉన్నతస్థానంలో నిలబెట్టేందుకు అహర్నిశలు కృషిచేసేవారని ఆయనతో తమకున్న సాన్నిహిత్యాన్ని నెమరువేసుకొని ఘననివాళులర్పించారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్రకమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి**



ఆర్టీసి చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కలిసిన ఆర్టీసి తెలంగాణ టిఎంయు ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి

చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త: ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసిన అనంతరం పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్రకమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి కోరారు. ఆర్టీసి నూతన చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని థామస్‌రెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కార్మికులకు రావాల్సిన వేతన సవరణ, డీఏ బకాయిలు, బాండ్ల మొత్తాలు, సీసీఎస్, పిఎఫ్ నిధుల కేటాయింపు ఇంకా అనేక ఆర్థిక సమస్యలను ఖచ్చితంగా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. సంస్థ పురోభివృద్ధికి, కార్మిక సంక్షేమం కోసం చైర్మన్, ఎండి చేసే అంశంలో తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అదే విధంగా విలీన లక్ష్యం నెరవేరే వరకు ఆర్టీసి టిఎంయు ప్రభుత్వంతో యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతూ పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటుందన్నారు. కార్మికులు సమస్యల విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తప్పక విలీన సమస్యల పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వచ్చేది కాంగ్రెస్ పార్టీ.. ఇస్తుంది ఆరు గ్యారెంటీలు

**సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్**



భగవంతాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్

బేగంపేట అక్టోబరు 10,ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని,ఆరు గ్యారెంటీలను తప్పక ఇస్తుందని సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్ అన్నారు. మంగళవారం బేగంపేట పరిధిలోని భగవంతాపూర్‌లో డాక్టర్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీర్ఎస్ ప్రభుత్వం మాటలు గొప్ప ఆచరణలో చిప్ప అన్న చందంగా తయారైందని ఆయన ఆరోపించారు.సనత్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నో బస్తీలలో నేటికి సరియైన మౌళిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అధికార పార్టీ తీరు ఆర్భాటం గొప్ప అభివృద్ధి శూన్యం అన్న చందంగా ఉందని ఆయన ఎద్దేవా చేసారు.పథకాల పేరుతో కొందరికే లబ్ది చేకూరుతుందని,అది కూడా అధికార పార్టీకి చెందిన వారికే దక్కుతున్నాయని,అర్హులకు అందడం లేదని ఆయన దుయ్య బట్టారు. ఈ పాదయాత్రలో కిరణ్,కమల్‌రాజ్,మణిమాల,రమేష్ పాల్గొన్నారు.

## పాతబస్తీలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

యాకుత్‌పుర,అక్టోబరు 10 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఆధార్ కార్డు నమోదు చేసే సెంటర్ లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.ప్రస్తుతం చాంద్రాయణగుట్ట,చార్మినార్,బహదూర్‌పుర,యాకుత్‌పుర నియోజకవర్గాలలో ఎక్కడ ఆధార్ కార్డు నమోదు చేసే కేంద్రం లేదు.మలక్‌పేట్ నియోజకవర్గం సీతారాంబాగ్‌లో ఉన్న ఆధార్ సెంటర్ పాతబస్తీ ప్రజలు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది.పాతనగరంలోని చాంద్రాయణగుట్ట, చార్మినార్,యాకుత్‌పుర,బహదూర్‌పుర నియోజకవర్గాలలో లక్షలాది మంది ప్రజలు ఉన్నారు. మూసారాంబాగ్‌లో ఉన్న ఆధార్ కార్డు కేంద్రానికి ప్రజలు వెళ్లె సమయంలో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.పాతబస్తీ గౌలిపురలోని మిత్రక్లబ్, అలియాబాద్‌లోని పూల్‌బాగ్ చమన్ మైదానంలో ఆధార్ కార్డు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బి.రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.నాలుగు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.పాతబస్తీలో ఎక్కువ శాతం పేద ప్రజలు ఉన్నారని,దూర ప్రాంతాలలో ఉన్న ఆధార్ కార్డు నమోదు చేసే సెంటర్‌కు వెళుతుతున్న సమయంలో డబ్బులు ఖర్చు అవుతున్నాయని,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాతబస్తీలో ఆధార్ కార్డు సెంటర్‌ను నెలకొల్పాలని రమేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త : ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రశాంత్‌నగర్‌లో శ్రావణి హాస్పిటల్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుఖశాంత్ ఆధ్వర్యంలో వారి హాస్పిటల్ దగ్గర మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, బాడీఫ్యాట్, బాడీమాస్ ఇండెక్స్, ఈసీజీ మొదలగు వైద్య పరీక్షలు, శ్రావణి హాస్పిటల్స్ వారి ద్వారా డాక్టర్ సుఖశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 110మంది సభ్యులకు ఈ శిబిరానికి హాజరై తమకు సంబంధిత వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు. ఇందులో మన సమాజ సభ్యులు కూడా 20మంది వరకు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇటువంటి సేవా కార్యక్రమం మన వీరశైవ లింగాయత్ సమాజం కూకట్‌పల్లి తరపున మన ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుఖశాంత్ నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు.

## హత్తుకునే సన్నివేశాల సందేశాత్మకం-క్రాంతి నాటకం



రవీంద్రభారతి, అక్టోబరు 10 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, క్రియేటివ్ థియేటర్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ రచయిత్రి మెర్సీ మార్గరెట్ రచన, నాటకీకరణ, అజయ్ మంకెనపల్లి డిజైన్ స్కీనోగ్రఫీ, కావలి వీరమనోహార్ దర్శకత్వంలో రూపొందిన క్రాంతి నాటకం ప్రేక్షకుల హృదయాలకు హత్తుకుపోయే అద్భుత సన్నివేశాలు, సంగీతం, దృశ్యీకరణ, కళ్లుమిరుమిట్లు గొలిపే రంగురంగుల లైటింగ్, సెట్టింగ్స్ అన్నింటికిమించి ఆయా పాత్రల్లో జీవించిన యువత కుదిర్, లక్ష్మీనారాయణ, రంజిత్, ఈశ్వర్, చరణ్, కుమారస్వామి, శ్రీనాథ్, త్రివేణి, శివ, వరలక్ష్మి, కృష్ణ, విశ్వాతేజ ఆయా పాత్రల్లో జీవించి మెప్పించి సందేశాత్మకంగా సాగిన క్రాంతి నాటకం ఆహుతులను ఎంతగానో అలరించి, రంజింపజేసి తన్మయత్వంలో ఓలలాడించింది. కథాంశంలోకి వెళితే మార్పు ఈ రోజుల్లో, ప్రజల్లో, చదువుకున్న విద్యావంతుల్లో ఎంతవరకు వచ్చింది? కులాలు, మతాల మధ్య వైదుర్యాలు, మానవత్వం, సమసమాజం నిజంగా ఈ నేలమీద, అందరికీ ఒకేలా ఉందా?? అని వల్లెవేసుకుంటూ పోతే నేటికీ ఆనాటి పెద్దయ్యదొరల క్రూరత్వం, అన్యానానికి వ్యతిరేకంగా విప్లవాత్మక ఉద్యమాన్ని ఒక యువకుడు ఎలా నడిపించాడు? చివరికి దౌర్జన్యాన్ని ఎలా ముగించాడు?? అనే ప్రధాన కథ చుట్టూ తిరిగే కథే క్రాంతి నాటకం. ప్రతీఒక్కరూ తప్పక చూసి స్పూర్తిని పొందాల్సిన సందేశమే నాటక ఇతివృత్తం అందర్నీ ఆకట్టుకుందనడంలో సందేహంలేదు.

## రోగ్య, భద్రతా పథకం జిఓ విడుదలపై సిఎంకు కృతజ్ఞతలు

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 10ప్రభాతవార్త: రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య, భద్రతా పథకంపై జి.ఓ విడుదల చేయడం పట్ల తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాంపల్లిలోని టిఎన్‌జిఓ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు,ఇటు ప్రభుత్వం ఉద్యోగులు, సామాన్యులు ఆయురోగ్యాలతో ఉండాలన్నారు. యూనివర్సిటి ఉద్యోగులకు,లైబ్రరీ, అగ్రికల్చర్, మార్కెటింగ్ ఉద్యోగులకు కూడా ఆరోగ్య పథకం అమలు చేయాలని కోరారు.

## జర్నలిస్టు దత్తాత్రేయ కుటుంబాన్ని ఆదుకుంటాం

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



దత్తాత్రేయ కుమార్తెకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: సీనియర్ జర్నలిస్టు దత్తాత్రేయ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన జర్నలిస్టు దత్తాత్రేయ చిన్న కుమార్తె హారిణి రష్యాలో మెడిసిన్ విద్యాభ్యసం పూర్తి చేయడానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగళవారం హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాలేరు వెంకటేష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ తాను జిహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్‌గా వ్యవహరించిన నాటినుండి దత్తాత్రేయతో తనకు మంచి పరిచయం ఉందన్నారు. నిరంతరం వార్తల సేకరణలో ఆయన ముందుంటూ క్రమశిక్షణతో పనిచేసేవారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ కుమార్తెను ఆశీర్వదిస్తూ కష్టపడి చదివి ఉత్తమ వైద్యురాలుగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందాలని పేర్కొన్నారు.

## రికాబ్‌గంజ్‌లో అన్నదానం



చార్మినార్,అక్టోబరు 10 ప్రభాతవార్త : అశోక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పాతబస్తీ రికాబ్‌గంజ్‌లో అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ కుంభమేళ అగ్రవాల్ బంధు వ్యవస్థాపకులు స్వర్గీయ అశోక్ కుమార్ అగర్వాల్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామని తెలిపారు.అశోక్ ఫౌండేషన్ ప్రతినిధులు అనూప్ అగర్వాల్,రవీంద్ర కుమార్ నార్‌నౌల్, రాజ్‌కుమార్ భట్టడ్,పవన్ భట్టడ్, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, అక్టోబరు 10 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 11వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు పాతబస్తీలోని జెహరానగర్,మీరాలంమండి,పురానీహవేలి తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి అధికారులు తెలిపారు.

## బిఎస్పీ గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారిగా మూల రామ్‌చరణ్‌దాస్



బిఎస్పీ రాష్ట్రాధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌తో రామ్‌చరణ్‌దాస్, రమేష్ తదితర నాయకులు

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : బహుజన సమాజ్ పార్టీ బిఎస్పీ గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారిగా మూల రామ్‌చరణ్ దాస్‌ను బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నియమించినట్లు గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చాట్ల చిరంజీవి తెలిపారు. ప్రస్తుతం బిఎస్పీ చార్మినార్ నియోజకవర్గం అధ్యక్షుడుగా ఉన్న రామ్‌చరణ్‌దాస్‌ను జిల్లా కోశాధికారిగా నియమించడం వల్ల పాతనగరంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని ప్రకటించారు. అలాగే చాంద్రాయణ్‌గుట్ట ఉప్పుగూడకు చెందిన కె.రమేష్‌ను గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ గ్రేటర్ హైదరాబాద్ నూతన కోశాధికారి, కార్యదర్శులుగా నియమితులైన ఎం.రామ్‌చరణ్‌దాస్, కె.రమేష్‌లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు, జిల్లా అధ్యక్షుడు చాట్ల చిరంజీవికి ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి తమవంతు సంపూర్ణ కృషిచేస్తామని హామీనిచ్చారు.

## రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తాం

**ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ**



అభివాదం చేస్తున్న వరప్రసాద్, జాన్‌మాస్క్, మాధవరావు

హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త: మహిళా సాధికారతే లక్ష్యంగా నౌహీరా షేక్ స్థాపించిన పార్టీ ఆలిండియా ఎంపవర్మెంట్ పార్టీ అని ఆపార్టీ కోర్‌కమిటీ కన్వీనర్ వరప్రసాద్ తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలలోన ఆయన మాట్లాడుతూ 2017లో హీరాగ్రూప్ అధినేత నౌహీరాషేక్ స్థాపించిన ఈపార్టీ కర్ణాటకలో గత ఎన్నికలలో 224 నియోజకవర్గాలలో పోటీ చేసి అత్యధిక ఓట్లశాతాన్ని సాధించిందన్నారు.అలాగే అక్కడ మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో సర్పంచ్‌లను గెలుచుకుందన్నారు. అదేస్పూర్తితో వచ్చే తెలంగాణ రాష్ట్ర ఎన్నికలల్లో 119 నియోజకవర్గాలల్లో మహిళా ఎంపవర్మెంట్ పార్టీ పోటీ చేస్తుందన్నారు. తమ అధినేత్రి ఎన్నో అవమానాలకు గురిచేసినా ఆకలినైనా భరిస్తాం..అవమానాన్ని సహించం అన్న నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. రానున్న తెలంగాణ ఎన్నికలల్లో మహిళలకు 50శాతం తెలంగాణ ఉద్యమకారులకు 20శాతం, ఎస్ఎస్టి మైనార్టీ మేధావులకు 20శాతం రైతులకు, నిరుద్యోగులకు పదిశాతం టికెట్లు కేటాయిస్తామన్నారు. తమ పార్టీ అధికారంతోకి వచ్చాక రైతుభీమాను అరవైసంవత్సరాలకు పరిమితం చేయకుండా జీవిత కాలం వరకు వర్తింపజేస్తామన్నారు. ఉచిత విద్యుత్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అందిరికీ ఇస్తామన్నారు. అలాగే తదుపరి సమావేశంలో తమ పూర్తి మేనిఫెస్టో ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జాన్‌మాస్క్, పార్టీ న్యాయ సలహాదారుడు ఆర్‌మాధవరావు, డాక్టర్ మీనాక్షీ పద్మనాభం, తారా, న్యాయవాదులు దీపా నాగమంజరి, పజశారద తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులను ఒంటరివారు కానివ్వం

**తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి**

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : వృద్ధాప్యములో ఉన్నవారు తద్వారా వచ్చే మానసిక రుగ్మతలకు గురైనవారు ఒంటరివారు కాదని, వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో న్యాయ సేవాసంస్థలు ముందుంటాయని, వారు సమాజంలో సముచిత న్యాయం పొందడానికి తగిన సహాయ సహకారాలు అందేలా చూస్తామని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి భరోసానిచ్చారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థవారి పథకం వృద్ధులు–న్యాయసేవలులో భాగంగా ఫాతిమా ఓల్డ్‌యేజ్ హోంలో దాతలు కేరింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్, హైదరాబాద్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఉమ్మడి సహకారంతో ఏర్పాటుచేసిన ఆల్కలైన్ వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోవర్ధన్‌రెడ్డి వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, లీగల్ సర్వీసెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రేమావతి మాట్లాడుతూ వృద్ధులకు ఏవైనా సమస్యలుంటే దగ్గరలోని లీగల్ సర్వీసెస్ సంస్థను సంప్రదించాలని నిర్వాహకులకు సూచించారు. కోఆర్డినేటర్ అబ్దుల్ వాసె, హోం కార్యదర్శి వాసెఫ్, రజాక్ తదితర పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైభవంగా ద వాయిస్ ఆఫ్ కళావేదిక సింగింగ్ ఛాలెంజ్

రవీంద్రభారతి, అక్టోబరు 10 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్, ప్రఖ్యాత సాంస్కృతిక సేవాసంస్థ కళావేదిక ఆధ్వర్యంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ కౌన్సిల్ పూర్వ చైర్మన్, సినీనిర్మాత, కళావేదిక వ్యవస్థాపక చైర్మన్ ఆర్.వి.రమణమూర్తి సంస్మరణార్థం ఈరోజు రేపు 11, 12 తేదీల్లో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ద వాయిస్ ఆఫ్ కళావేదిక సింగింగ్ ఛాలెంజ్‌ను రెండురోజులపాటు కళావేదిక కార్యదర్శి, ఆర్.వి.రమణమూర్తి కుమార్తె రాయవరపు భువన మీడియాకు తెలిపారు. ఈ ఛాలెంజ్‌లో విజేతలైన నలుగురికి వాయిస్ ఆఫ్ కళావేదిక 2023 బిరుదును ప్రదానం చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్ సభాధ్యక్షతన జరిగే ఈ సింగింగ్ ఛాలెంజ్ ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రారంభకులుగా డా. సముద్రాల వేణుగోపాలాచారి, ఆత్మీయ అతిథులుగా కె.ఎల్.దామోదర్ ప్రసాద్, కె.అనుపమ్‌రెడ్డి, కె.ఎం.రాధాకృష్ణణ్, జి.రామ్‌బాబు తదితరులు పాల్గొంటారని భువన వివరించారు. అధికసంఖ్యలో సినీసంగీత ప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి, పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆసాంతం తిలకించి విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ముచ్చర్ల జీవితం తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో గొప్ప పాత్ర పోషించారు



సభలో ప్రసంగిస్తున్న ఆకునూరి మురళి, వినాయకరెడ్డి, శ్రీధర్, పాశం యాదగిరి, విమలక్క, పృథ్వీ తదితరులు

సైఫాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా తొలి, మలి దశ ఉద్యమాల్లో ముచ్చర్ల సత్యనారాయణ పాల్గొన్నారని కాకతీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు ఎ.వినాయక్‌రెడ్డి కొనియాడారు. తెలంగాణ కోసం పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారని చెప్పారు. ముచ్చర్ల సత్యనారాయణ:స్మారకోపన్యాస కమిటీ నిర్వహణలో ముచ్చర్ల 7వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ గతం, వర్తమానం-ముచ్చర్ల పాత్ర'పై జరిగిన సత్యనారాయణ స్మారకోపన్యాసం ఆయన చేశారు. తెలంగాణ రాష్ట్రం సాకారం కావాలంటే గత ఉద్యమాల్లో ఎందుకు విఫలమయ్యామో తెలుసుకోవాలన్నారు. ముచ్చర్ల తన మాటలు, పాటలు, సాహిత్యం ద్వారా తెలంగాణ ఉద్యమంపై ప్రజలను చైతన్యవంతం చేశారని ఆయన కొనియాడారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ ముచ్చర్ల స్కూల్ స్థాయిలో పాటలు రచించి పాడారని, తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న ఆంధ్రవారిపై తిరుగుబాటు చేశారని, సర్పంచ్ స్థాయి నుంచి మంత్రి స్థాయికి ఎదిగారన్నారు. పేదల పట్ల స్పందించిన ఆయన ఎన్టీఆర్‌ను, ఆదిపత్యాన్ని సైతం ఎదరించారని, విద్య, భూమి, నిరుద్యోగం తదితర అంశాలపైన కూడా పోరాటాలు చేశారని మురళి గుర్తు చేశారు. సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి మాట్లాడుతూ సత్యనారాయణ రోజు పోరాటాలను చేసేవారని తెలంగాణ ఉద్యమ చరిత్రలో అసలైన పోరాట యోధుల పేర్లు గల్లంతు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన ఎఐసిసి నాయకురాలు సోనియాగాంధీ పేరును కెసిఆర్ ఉచ్ఛరించడం లేదని, తెలంగాణ కోసం ఉద్యమించిన సుష్మస్వరాజ్ పేరును బిజెపి వారే ఎత్తడం లేదని, ఇలా ఎంతోమంది ఉన్నారన్నారు. తెలంగాణను ఎదిరించిన వారు మంత్రులైనారని, నాడు, నేడు పాలన ఒక్కటేనని, ఏజెంట్లు పాలనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ సభకు డా.సంగంరెడ్డి పృథ్వీరాజ్ అధ్యక్షత వహించగా ప్రముఖ జర్నలిస్టు మాడభూషి శ్రీధర్, విమలక్క, దురువు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శిగా నర్సింహారెడ్డి



బీరోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శిగా పి, నర్సింహారెడ్డిని నియమించిన మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

**కోట్‌పల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శిగా పి,నర్సింహారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ బీరోల్ గ్రామంలో హథ్ సే హథ్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర సాయి, మరియు జిల్లా స్థాయి కార్యవర్గం చేసి వారిని నియమించారు. ఈసందర్భంగా రాష్ట్ర యువజన కార్యదర్శిగా పి,నర్సింహారెడ్డి మాట్లాడుతూ. నాపై నమ్మకంతో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో పదవి ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ పదోన్నతులు కల్పించినందుకు ఆహర్నిశలు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పని చేస్తామన్నారు, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వికారాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రసాద్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపోందడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి వహీద్‌మియా, కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ ఆన్సారీ, కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రేస్‌పార్టీ నాయకులు.

**బొంరాస్‌పేట్, అక్టోబర్10, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల కార్డు గురించి బొంరాస్‌పేట్ మండలం మదన్‌పల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్, నాయకులు పెద్దఎత్తున పాల్గోని ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఇంటింటి తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరిస్తుంటే ప్రజల నుండి మంచి స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జయకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, మల్లికార్జున్, కిష్టప్ప, రవిగౌడ్, కాశప్ప, మాజీ సర్పంచ్ రాములు, నర్సిములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## రాజకీయ పార్టీల గోడపత్రికలు,పెయింటింగ్‌ల తొలగింపు



గోడపత్రికలను తొలగిస్తున్న ఆర్ఐ రవీంద్రచారి.

**బొంరాస్‌పేట్, అక్టోబర్10, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల షెడ్యూల్ సోమవారం నుండి అమలులోకి రావడంతో రెవేన్యూ అధికారులు ఆర్ఐ రవీంద్రచారి, సిబ్బందితో కలిసి బొంరాస్‌పేట్ మండల బుర్రితాండ గ్రామపంచాయతీ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడపత్రికలు, పెయింటింగ్‌లను తొలగించడం జరిగింది. ఎన్నికలషెడ్యూల్ ప్రకారం రాజకీయ పార్టీల గోడపత్రికలు, పెయింటింగ్‌లు గ్రామాల్లో ఉండరాదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.

## సేంద్రియ పద్ధతుల్లో కూరగాయాలు పండించాలి




చందన్‌వెల్లిలో కూరగాయాల విత్తనాలను పంపిణీ చేస్తున్న ఉపసర్పంచ్

**షాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
కూరగాయల విత్తనాలు ఎరువులు లేకుండా సేంద్రియ పద్ధతిలోనే పెంచాలని చందన్‌వెల్లి ఉపసర్పంచ్ ప్రమీల అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామంలో వెల్స్పున్ పౌండేషన్ ఆధ్వర్యంలో 35మందికి కూరగాయాల విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఎరువులు లేకుండా సేంద్రియ పద్ధతిలో కూరగాయాలు పండిస్తే చాలా మంచిదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

### -ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి



పూడూరు మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులకు బిఆర్‌ఎస్‌పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, అజీం తదితరులు

**పూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండల కేంద్రం సమీపంలోని వ్యవసాయ క్షత్రంలో మండలం పరిధిలోని తిర్మలాపూర్, రాకంచెర్ల గ్రామాల కు చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎండి షఫి, రాహుల్, కిషన్, భీంలానాయక్‌లు తమ అనుచరులతో కలిసి భారీసంఖ్యలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి బిఆర్‌ఎస్‌పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాకర్షణగల్ల ప్రభుత్వ పథకాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని ఆరోపించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ విజయం సాధించి, ముచ్చటగా మూడోసారి సిఎం కేసిఆర్ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం, మండల పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్, తిరుకలనాథస్వామి దేవస్థానం చైర్మన్ జాజుల నర్సింహ్మా, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎండి అజీ మొద్దీన్, దేవనోనిగూడెం వెంకటయ్య, ప్రభాకర్‌గుప్తా, బీక్యానాయక్, బాలు, రాజేందర్, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దేశానికే తలమానికంగా నిలుస్తుంది : కార్తీక్‌రెడ్డి



కందుకూరులో జరిగిన బిఆర్‌ఎస్ యువ సమ్మేళనంలో మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి

**కందుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజనక వర్గం అభివృద్ధి ప్రధాత అలుపెరుగని శ్రామికురాలు పి సబితాఇంద్రారెడ్డికే జరగబోయే ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు ఉన్నదని బిఆర్‌ఎస్ యువనాయకులు పి కార్తీక్‌రెడ్డి పేర్కోన్నారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో జరిగిన మహేశ్వరం, కందుకూరు మండలాల బిఆర్‌ఎస్ యువజన విభాగం కార్యకర్తలు నాయకులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షులు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి అధ్యతన జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్‌కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్‌ముదిరాజ్ లతో కలిసి పాల్గొన్న కార్తీక్‌రెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడారు. ..రాజకీయాలలో యువతక్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. యువత అనుకుంటే సాధించలేనిది అంటు ఉండదని ప్రత్యేక తెలంగాణ సాదనలో యువత స్ఫూర్తిదాయకంగా నిలిచారని సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధిలోను యువత స్ఫూర్తి దాయకంగా నిలవాలన్నారు. నమ్మిన ప్రజలకు వెన్నంటి ఉండి వారి అభివృద్ధి సంక్షేమానికి పాటుపడె అలుపెరుగని పోరాటయోదురాలు ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ప్రగతి ప్రధాత సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఒర్వలేని విపక్షాలు ప్రజలను మాయచేయాలని చూస్తున్నాయని గతంలో కాంగ్రేస్ పాలన చూశామని వారి పాలనలోనే తెలంగాణకు తీరనిఅన్యాయం జరిగిందన్నారు. ఇక భాజపా కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని వివక్షచూపిదన్నారు. ఈ విషయాలపైన యువత అవగాహన పెంచుకోవాలని సిఎం కేసిఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి నూతన కార్యక్రమాలను చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. కేసిఆర్ నాయకత్వంలో సబితాఇంద్రారెడ్డి కృషితో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి జరుగబోయే ఎన్నికలలో బిఆర్‌ఎస్ అభ్యర్ధిగా పోటీచేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని ఆశీర్వదించాలని యువత ఈ విషయాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఈ నెలరోజులు యువత పనిచేస్తే మిగతా ఐదు సంవత్సరాల కాలం సబితారెడ్డి ప్రజలోసం పనిచేస్తుందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల బిఆర్‌ఎస్ యువజన విభాగం ప్రతినిదులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

### -మాజీ మంత్రి ప్రసాద్ కుమార్



బీరోల్ గ్రామంలో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

**కోట్‌పల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త :**
వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని తనను ఈసారి గెలిచి చూపిస్తే వికారాబాద్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామంలో హథ్ సే హథ్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ తీసుకోచ్చిన ఆరు గ్యారెంటీ హమీలను ప్రజలకు వివరించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. బీఆర్‌ఎస్ పార్టీ వికారాబాద్ ప్రాంతానికి అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు తప్పా ఏమి లేదని బీఆర్‌ఎస్ పార్టీ ఒక మోస పూరితమైన పార్టీ అని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలను మోసం చేయడం తప్పా చేసింది ఏమి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి వహీద్‌మియా, కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ ఆన్సారీ, వికారాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు సతీష్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా ధ్రాన కార్యదర్శి పి,నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, యూత్ మండల అధ్యక్షులు క్రిష్ణరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు రాములునాయక్, తదితరులు పాల్గోన్నారు.

# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ విజయం ఖాయం



నాగారంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, అక్టోబరు10, ప్రభాతవార్తః**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ విజయం ఖాయమని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతీ నగర్ గార్డెన్స్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృదినద పనులను చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు కరెంటు సరిగ్గా ఉండలేదన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలోనే 24 గంటల కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలోనే నాగారం మున్సిపాలిటీని ఎన్నో కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఈ మద్య కాలంలో విద్యార్థులకు అల్పాహారం పెట్టడం దేశంలోని ఏ రాష్ట్రంలో లేదన్నారు. మన నియోజకవర్గానికి మంత్రి మల్లారెడ్డి రావడం మన అదృష్టమన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రజలు మళ్లీ కష్టాలు ఎదుర్కోవడం ఖాయమన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. పది కాలలు ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ముందుకు వెలుతున్నారని అన్నారు. మంత్రి మల్లారెడ్డి హయాంలో ఈ సారి హాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్, గోక కళావతి, బుదవరం తురువెంగళ లక్ష్మీ, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి, గూడూరు సబిత అంజనేయులుగౌడ్, కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి, కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ మెంబర్లు అశోక్‌గౌడ్, స్వప్న, ఆదం షఫిక్, ఎండి రఫియా తదితరులు పాల్గొన్నారు.

# పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్

### - రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రతీ గడపకు తీసుకెళ్తాం
### - 6 గ్యారంటీలతో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
### - టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**
సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను బిఆర్‌ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ మోసం చేస్తున్నారని టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చేబుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రతీ గడపకు తీసెకుళ్తామన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో సంక్షేమఫలాలు సోంత పార్టీ నాయకులకే అందుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రతీఒక్క నిరుపేదకు అందేవిదంగా పాలన చేసిందని కొనియాడారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక కూలి పనులు చేసుకుంటూ బ్రతికే పరిస్థితి నెలకొందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నియోజకవర్గానికి చేసిందేమిలేదని నియోజకవర్గంలోని పేదలందరికి ఇండ్లు ఇచ్చాకే ఓట్లు అడగాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాన బోజనమే సరిగ్గలేదు కాని, ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ ఎందుకని ప్రశ్నించారు. అర్హులైన వారందరికి దళితబంధు, బీసిబంధు, గృహలక్ష్మీ పథకాలు వర్తింపజేయాలని అన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను నియోజకవర్గంలోని ప్రతిగడపకు తీసుకెళ్ళి ప్రజలను చైతన్య పరుస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేది ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈర్లపల్లి వెంకట్‌రెడ్డి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, దెంది రాంరెడ్డి, జంగారెడ్డి, కమళాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# అక్రమంగా నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను నిలిపివేయాలి

### - జిల్లా పంచాయతీరాజ్ అధికారికి ఇబ్రాహీం ఫిర్యాదు

**పూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
తన ఇంటి స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను నిలుపుదల చేయాలని కోరుతూ వికారాబాద్ జిల్లా పంచాయతీరాజ్ అధికారికి పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామానికి చెందిన మహ్మద్ ఇబ్రాహీం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మన్నెగూడలో అదేగ్రామవాసి ఫయాజ్‌ఖాన్‌తోకలిసి విలేకరులతో మాట్లాడారు. తాను చెన్‌గోముల్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన కేసర్‌ఖానొల్ల నవాజ్‌ఖాన్, షాహెదాబేగంల వద్ద 2019వ సంవత్సరంలో ఇంటి నెంబరు 3.4లోగల 336 చదరపు గజాల ఇంటిస్థలాన్ని కొనుగోలు చేశానని వివరించారు. ఇట్టిస్థల రిజిస్ట్రేషన్‌కు సంబంధిచిన పూర్తి పత్రాలుకూడ తనవద్ద ఉన్నాయని తెలిపారు. అయితే ఇటీవల తన ఇంటి స్థలంనుండే సిసిరోడ్డును నిర్మిస్తామని కొందరు వ్యక్తులు దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. తాను కొనుగోలు చేసిన స్థలంలో సిసిరోడ్డును నిర్మించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఈ విషయమై స్థానికి పంచాయతీ కార్యదర్శికి పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేధన చెందారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తన ఇంటిస్థలం నుండి సిసిరోడ్డును నిర్మిచకుండా తగు ఆదేశాలు జారీచేసి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.



చెన్‌గోముల్ గ్రామంలో సిసిరోడ్డును నిర్మించతలపెట్టిన ఇంటి స్థలం

# బిఆర్‌ఎస్‌లో భారీ చేరికలు



బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న ఆర్కపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు

**మాడ్గుల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన 20మంది నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

### -కొడంగల్ నూతన ఎస్సై భరత్‌రెడ్డి

**కొడంగల్, అక్టోబర్ 10ప్రభాతవార్త**
మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కొడంగల్ ఎస్సై భరత్‌రెడ్డి అన్నారు. కొడంగల్ ఎస్సైగా బదిలీపై వచ్చిన ఆయన మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలతో మమేకమై సేవలు అందిస్తానన్నారు. కాగా కొడంగల్ ఎస్సైగా విధులు నిర్వహించిన రవిగౌడ్ గత మూడు నెలల క్రితం దోమ ఎస్సైగా బదిలీపై వెళ్ళగా అప్పటినుంచి కొడంగల్ ఎస్సై పోస్టు ఖాళీగా ఉండడంతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న భరత్‌రెడ్డి కొడంగల్ ఎస్సైగా బదిలీపై వచ్చారు.

## ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తాం



అవుశాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న గ్రామశాఖ అధ్యక్షుడు సల్మాన్‌ఖాన్.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్10, ప్రభాతవార్త:**
గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఆరు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌ఖాన్ అన్నారు. అవుశాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నివాసంలో గ్రామ కమిటీ సభ్యులు మంగళవారం సమావేశమై అసెంబ్లీ ఎన్నికల నగారా ప్రకటించినందున ఎన్నికల్లో పార్టీ కొరకు ప్రచారం చేయడానికి సమావేశమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీని గ్రామంలో బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలను గ్రామంలో ఇంటింటికి తిరిగి మద్దతు కూడగట్టేందుకు ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంటు కాసుల వెంకటేశ్, ఉపాధ్యక్షుడు పడిగం నరేశ్, ప్రధాన కార్యదర్శి ఉట్కూరి భాను ప్రకాశ్ గౌడ్, కార్యదర్శి అక్బర్, కోశాధికారి అయిలయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొరికంటి కృష్ణ, మైనారిటీ అధ్యక్షుడు బడేసాహెబ్, మైనారిటీ వైస్ ప్రెసిడెంటు షేక్ ఇమామ్, కమిటీ సభ్యులు షేక్ బాబా, అంజయ్య, సాయి గౌడ్, శ్రీను, కెకె. ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం



టిడిపి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరిక్రిష్ణ

**ఘట్‌కేసర్, అక్టోబరు10, ప్రభాతవార్తః**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరిక్రిష్ణ అన్నారు. మంగళవారం ఘట్‌కేసర్‌లోని హనుమంత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మేడ్చల్ నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి సుంకరి వెంకటేష్, రాష్ట్ర నాయకులు యాసిన్, టిడిపి ఘట్‌కేసర్ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, ఉపాధ్యక్షులు సామల జగన్‌మోహన్‌రెడ్డి, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు జంగారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు క్రిష్ణారావు, నాయకులు మహేష్, పాటి సురేందర్‌రెడ్డి, వేణుగోపాల్, మడ్డి రాము, బత్తుల మహేష్, ఉమాశంకర్, వెంకటేష్, భాస్కర్, కుమ్మరి మీనయ్య, మునిగొండ శంకర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు



ఘట్‌కేసర్ గురుకుల కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల కొరకు ట్రోజర్ యంత్రంతో చదును చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జనచైతన్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి సారా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం గురుకుల కళాశాల మైదానంలో ట్రోజర్ సహాయంతో చదును చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా జన చైతన్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా తమ సంఘంతో పాటు యువజన సంఘాల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దసరా సందర్బంగా నిర్వహించే రావణ దహనం వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సేవా సమితి సభ్యులు అబ్బసాని పొన్నయ్య, మాజీ వార్డు సభ్యులు ఎం. రామ్మోహన్, కేశపట్నం, కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, లంబ పవన్, అంకం చందు యాదవ్, శివరాత్రి సురేశ్, గందారి సురేశ్, అబ్బసాని భాను యాదవ్, యంజాల ప్రశాంత్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగటి నారాయణ సేవలు చిరస్మరణీయం



నారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 10, (ప్రభాతవార్త) :**
ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసిన యూటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నాగటి నారాయణ సేవలు చిరస్మరణీయమని టీఎస్‌యూటీఎఫ్ నాకులు కొనియాడారు. మంగళవారం నారాయణ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో టీఎస్‌యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ... నారాయణ సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాలతో పోరాడి సాధించిన ఘనత మన నారాయణ గారికే దక్కుతందని అలాంటి నాయకుడి అడుగుజాడల్లో నడిచే అదృష్టం మాకు రావడం చాలా గర్వకారణముగా ఉందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా యూటీఎఫ్ సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేసి ఎందరో ఉపాధ్యాయులకు మార్గదర్శిగా నిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్.నర్సింములు, బి.కృష్ణయ్య, శేఖర్‌గౌడ్, బాలయ్య, ఎం.చంద్రయ్య, వి.వెంకటేశ్వర్లుగౌడ్, శ్రీనివాసులు, సి.శివరాములు, ఎం.సురేందర్, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### -మాజీ ఎంపిపి జ్యోతి శ్రీనివాస్‌నాయక్

**యాచారం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**
తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను ఎంత గారడి చేసినా కాంగ్రెస్ వైపే ఉన్నారని మాజీ ఎంపిపి రమావత్ జ్యోతి శ్రీనివాస్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలోని వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని వాటిని అందరూ అంగీకరించాల్సిన పరిస్థితి తప్పనిసరి అవుతుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ అధికార దాహంతో సంక్షేమ పథకాలు అంటూ మాటల గారడి చేస్తూ నిరుపేదల సంక్షేమాన్ని విస్మరించారన్నారు.